ChimataMusic.com
Patha Patala Parnasala

# ఘల్లు ఘల్లున కాలి గజ్జెలు మ్రోగంగ.. కలహంస నడకల కలికీ

చిత్రం: చల్ మోహన రంగ (1978)

పాడినవారు: బాలు

సంగీతం: బి. శంకర్ (ఘజల్ శంకర్)

గీత రచయిత:

---

పల్లవి:

ఘల్లు ఘల్లున కాలి గజ్జెలు మ్రోగంగ.. కలహంస నడకల కలికీ

సింగారమొలకంగ చీర కొంగులు జారే రంగైన నవమోహనాంగీ

ఈడూ జోడూ మనకు ఇంపుగ కుదిరింది కోపమెందుకే కోమలాంగీ.. రాణీ

ఘల్లు ఘల్లున కాలి గజ్జెలు మ్రోగంగ కలహంస నడకల కలికీ

ChimataMusic.com
Patha Patala Parnasala

చరణం 1:

అందాల గంధాలు పూసేయనా.. సింధూర కుసుమాలు సిగ ముడవనా

అందాల గంధాలు పూసేయనా.. సింధూర కుసుమాలు సిగ ముడవనా

చిలకమ్మో.. కులికి పలుకమ్మో

ఆ.. చిలకమ్మో.. కులికి పలుకమ్మో

నిలువెత్తు నిచ్చెన్లు నిలవేయనా.. నీ కళ్ళ నెలవళ్ళ నీడంచనా

మడతల్లో.. మేని ముడతల్లో.. ముచ్చట్లో.. చీర కుచ్చిట్లో

మడతల్లో.. మేని ముడతల్లో.. ముచ్చట్లో.. చీర కుచ్చిట్లో

పసుపు పారాణేసి.. పట్టె మంచం వేసి

పసుపు పారాణేసి.. పట్టె మంచం వేసి

దొంతు మల్లెల మీద దొర్లించనా

అలివేణి అలకల్లే.. నెలరాణి కులుకల్లే.. తరలెల్లి పోకమ్మా కలికీ!

ఈడూ జోడూ మనకు ఇంపుగ కుదిరింది కోపమెందుకే కోమలాంగీ.. రాణీ

ఘల్లు ఘల్లున కాలి గజ్జెలు మ్రోగంగ.. కలహంస నడకల కలికీ

చరణం 2:

గగనాల సిగపూల పరుపేయనా.. పన్నీటి వెన్నెల్లో ముంచేయనా

గగనాల సిగపూల పరుపేయనా.. పన్నీటి వెన్నెల్లో ముంచేయనా

నెలవంకా.. చూడు నా వంక

చిట్టి నెలవంకా.. చూడు నా వంక

నీ మేని హొయలన్నీ బులిపించనా.. ఎలమావి కోకేసి కొలువుంచనా

పొద్దుల్లో.. సందపొద్దుల్లో.. నిద్దట్లో.. ముద్దు ముచ్చట్లో

ChimataMusic.com

పొద్దుల్లో.. సందపొద్దుల్లో.. నిద్దట్లో.. ముద్దు ముచ్చట్లో

Telugu Pataala Parnasala

నట్టింట దీపాన్ని నడికొండ కెక్కించి

చీకట్ల వాకిట్లో చిందేయనా

పొగరంతా ఎగరేసి.. వగలన్నీ ఒలకేసి.. కవ్వించబోకమ్మా కలికీ

ఈడూ జోడూ మనకు ఇంపుగ కుదిరింది కోపమెందుకే కోమలాంగీ.. రాణీ

ఘల్లు ఘల్లున కాలి గజ్జెలు మ్రోగంగ.. కలహంస నడకల కలికీ